10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
ఆదివారం 6 అక్టోబర్ 2024 పేజీలు 8



# మద్యాల చెరువులో కూల్చివేతలు

## నిర్మాణాలు కూల్చారు సరే..! నింపిన మట్టి సంగతేంటి..?

రెవెన్యూ ఇరిగేషన్ యంత్రాంగం విధులు “చేతులు కాలాక ఆకులు పట్టున్న చందంగా” తయారయ్యాయి. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, కట్టుకాలువలు కబ్జాకు గురవుతున్నాయని పత్రికల్లో వార్తలు వచ్చినా..! దున్నపోతు మీద వర్షం పడిన చందంగా పర్యవేక్షణ విస్మరించి వ్యవహరిస్తున్నారు.. ఫిర్యాదు చేస్తేనే కూల్చివేతలు చేపడుతున్నారు.. బాధ్యతా రహితంగా విధులు నిర్వర్తిస్తూ అక్రమార్కులకు అమ్ముడు పోతున్నారు.. అందుకు నిదర్శనాలు కోకొల్లలు చెప్పవచ్చు.. గాజులరామారం సర్వే నెంబర్ 342, 329, 307, ప్రభుత్వ భూముల కబ్జాలో నలుగురు అధికారులను సస్పెండ్ చేసిన కలెక్టర్ ఏం కట్టడి చేశారు.. తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఇలా చెరువులు కబ్జాకు గురికావడం బాధాకరం.. గాజులరామారం సర్వే నెం.333, 334, వక్ఫ్‌బోర్డు భూములు కబ్జాకు గురయ్యాయని వార్తలు వచ్చినా నేటికీ చర్యల్లేవు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 5:**

- గాజులరామారం మద్యాల చెరువులో అక్రమ కట్టడాలపై అధికారుల చర్యలు..
- కబ్జా చేస్తుంటే చోద్యం చూశారు.. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే..! నింపిన మట్టి తొలగిస్తారా..?
- లేక్ఐడి నెం.2800/EN/15 చెరువు ఆక్రమణపై బీజేపీ అలుపెరగని పోరాటం..
- వార్తా పత్రికల్లో కథనాలతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి..
- ఎనిమిది ఎకరాలకు పెట్టిన ప్రహరీగోడ గెస్ట్‌హౌస్ కట్టడాన్ని నేలమట్టం చేసిన అధికారులు..
- సంబంధిత కబ్జాదారుడు.. 328 పట్టా భూమి పేరుతో 329 ప్రభుత్వ భూమి 00-30 గుంటలకు ఎసరు..?
- లేని పట్టా భూమికి పత్రాలు.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అధికారులతో కుమ్మక్కు..


చెరువులో ప్రహరీగోడ నిర్మాణం కూల్చివేత..

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామ పరిధిలోని, సర్వే నెం.335 మద్యాల చెరువు లేక్ఐడి నెం.2800/EN/15 కబ్జాలపై అధికారులు కొరడా ఝుళిపించారు.. మద్యాల చెరువు విస్తీర్ణం 11-70 ఎకరాలు ఉండగా..! ఎనిమిది ఎకరాల చెరువును బండ రాళ్ళు, మట్టితో నింపి దర్జాగా ప్రహరీగోడతో పాటు గెస్ట్‌హౌస్ నిర్మించాడు.. అంతకంటే ముందే అధికారులతో కుమ్మక్కయ్యాడో..! ప్రజాప్రతినిధుల సిఫార్సులే ప్రయోగించాడో..! తెలియదు కానీ, సదరు మద్యాల చెరువు స్థలాన్ని నిషేదిత జాబితా నుండి తొలగించి..! ఎనిమిది ఎకరాలు దర్జాగా ధరణి రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నాడు.. రికార్డులు కూడా తారుమారు చేశారని బీజేపీ ఆరోపణలతో తేటతెల్లం అయింది.. ఈ విషయం అందరికీ తెలిసిందే.. ఉన్నతాధికారులకు బీజేపీ ఫిర్యాదులు, పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు స్పందించారు.. శనివారం రెవయ,ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా మద్యాల చెరువులోని అక్రమ కట్టడాలను కూల్చివేశారు.. చెరువును కాపాడినందుకు బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు..


రూ.100 కోట్ల విలువైన..!
మద్యాల చెరువు కబ్జా..!


చెరువును ప్రైవేటు భూమిగా..!
రికార్డులు తారుమారు..?


మద్యాల చెరువు కబ్జాలపై అధికారులు కూల్చివేతలు..



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

---

# మూసి ప్రక్షాళనకు.. నడుం బిగిద్దాం..

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..



- నాగోల్ శుభం గార్డెన్స్‌లో మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఐలయ్య..
- ఒకప్పుడు హైదరాబాద్, నల్గొండ, రంగారెడ్డి ప్రజల దాహార్తి తీర్చిన మూసీనది..
- 1980వ దశకం నుండి హైదరాబాద్‌లో పారిశ్రామిక రంగం అభివృద్ధితో మురికి కూపంగా మూసీ..

-2 లో

# పిల్లలమర్రి పూర్వ విద్యార్థుల..
# ఆత్మీయ కలయిక..



- అధ్యాపకుల బోధన ఆటపాటలతో ఆటపట్టించిన నాటి జ్ఞాపకాలతో ఆత్మీయ సమ్మేళనం..
- సూర్యాపేట పిల్లలమర్రి గ్రామంలోని పాఠశాలలో 1984 నుండి 1994 విద్యార్థుల సమావేశం..
- గత జ్ఞాపకాలను దోస్తులతో నెమరువేసుకుని గురువులను భక్తితో నమస్కరించారు..

-3 లో

# మూసి ప్రక్షాళనకు.. నడుం బిగిద్దాం..





- నాగోల్ శుభం గార్డెన్స్‌లో మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఐలయ్య..
- ఒకప్పుడు హైదరాబాద్, నల్గొండ, రంగారెడ్డి ప్రజల దాహార్తి తీర్చిన మూసీనది..
- 1980వ దశకం నుండి హైదరాబాద్‌లో పారిశ్రామిక రంగం అభివృద్ధితో మురికి కూపంగా మూసీ..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 5:** ఒకప్పుడు హైదరాబాద్, నల్గొండ, రంగారెడ్డి ప్రజల దాహార్తి తీర్చిన మూసీనది,1980 నుండి హైదరాబాద్‌లో పారిశ్రామిక రంగం అభివృద్ధితో మురికి కూపంగా మారిందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు..మూసీ ప్రక్షాళనపై నాగోల్ శుభం గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున హాజరయ్యారు..

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. మురికి కూపంలో జీవితాలు అనుభవిస్తున్న సుమారు 25 లక్షల మందికి కాంగ్రెస్ సర్కార్ వెలుగులు నింపేలా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు.. మూసి చీకట్లో బతుకుతున్న పేద ప్రజల' ఆశాకిరణం మన ముఖ్యమంత్రి అంటూ పొగిడారు.. బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. మీకు అద్దాల మేడలు, ఫామ్‌హౌస్‌ల్లో లగ్జరీ జీవితం కావాలి..! పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మాత్రం మూసి ఒడ్డున దోమలు, రోగాలతో బ్రతకాలా కెసిఆర్..? అంటూ విమర్శించారు..

**మూసీ ప్రక్షాళనపై జరగాల్సిందే..**

వికారాబాద్ వద్ద అనంతగిరి కొండల్లో పుట్టి హైదరాబాద్ నగరం మధ్య నుండి వెళ్తున్న మూసీ కృష్ణానదికి ఉపనదిగా పేరొందినదని ఎమ్మెల్యే ఐలయ్య అన్నారు.. మీరు ఒక్కరోజు మీ గడీలను వదిలి మూసి పరీవాహక ప్రాంతంలో బ్రతకగలరా అంటూ కేసీఆర్, కేటీఆర్‌ని ప్రశ్నించారు.. మూసి నిర్వాసితులకు ఇల్లు ఇచ్చి మంచి జీవితాలు ప్రసాదించాలని ఈ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని, మూసీలో అక్రమ కట్టడాలను కూల్చాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు.. పేద ప్రజల ఓట్లు కావాలి కానీ వాళ్ళ జీవితాలు మాత్రం మార్చాలన్న ఉద్దేశం లేని దొరల మనస్తత్వం మీది అంటూ నిప్పులు చెరిగారు..



ఇకపై మూసీ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే పేదల ఉసురు తగిలి పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు..

# మూసీ నిర్వాసితులకు పక్కా ఇండ్లు ఇస్తం: మంత్రి సీతక్క

**హైదరాబాద్ పెన్ పవర్:**మూసీ నిర్వాసితులను బీఆర్ఎస్‌నాయకులు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఇవాళ గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం పక్కా ఇండ్లను కేటాయిస్తుందన్నారు. నిర్వాసితులను ఆగం చేస్తూ.. బీఆర్ఎస్ రాజకీయ ఆక్కసు డ్రామాలడుతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రధాని మోదీ రైతులకు నల్ల చట్టాలను అమలు చేస్తే కేసీఆర్‌మద్దుతు పలికారు. బీఆర్ఎస్‌అధికారంలో ఉన్నప్పుడు రైతులు పట్టించుకోలేదు. కనీసం సన్నవడ్లకు బోనస్‌ఇవ్వలేదు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయలేదు. ఇప్పుడు రైతుల పేరుతో దొంగ ధర్నాలు చేస్తున్నారు. ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా రైతుల కోసం బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతుంది. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌లేదు. వేల ఫామ్‌హౌస్‌లకు ఫ్రీ కరెంట్‌ఇచ్చిన కేసీఆర్ పేదల బాగు కోసం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయి. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కేరాఫ్‌అడ్రస్. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది' అని మంత్రి సీతక్క అన్నారు.

**కష్టపడి పనిచేయండి..**

గడ్డ అన్నారం మార్కెట్‌కు మంచి పేరు ఉందని, నూతన పాలకవర్గం కష్టపడి పనిచేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై ఫైట్ చేసిన చిలుక మధుసూదన్‌రెడ్డి చైర్మన్‌పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మరింత ఉపయోగపడేలా ఈ మార్కెట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను ఎప్పుటికప్పుడు రైతులు చేరుకునేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.



# పిల్లలమర్రి పూర్వ విద్యార్థుల.. ఆత్మీయ కలయిక..

## అధ్యాపకుల బోధన ఆటపాటలతో ఆటపట్టించిన నాటి జ్ఞాపకాలతో ఆత్మీయ సమ్మేళనం..

## సూర్యాపేట పిల్లలమర్రి గ్రామంలోని పాఠశాలలో 1984 నుండి 1994 విద్యార్థుల సమావేశం..

## గత జ్ఞాపకాలను దోస్తులతో నెమరువేసుకుని గురువులను భక్తితో నమస్కరించారు..







**సూర్యాపేట, పెన్ పవర్, అక్టోబర్ 5:** సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి గ్రామంలోని 1984 నుండి 1994 వరకు పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక సమావేశం ఆస్నేహితులు ఉద్వేగానికి లోనయ్యారు.. పెద్దమ్మ గుడి దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరూ వివిధ ప్రాంతాలనుండి హాజరై గత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగింది.. వీరితోపాటు ఆనాడు విద్యను బోధించిన అధ్యాపకులు కూడా ఎంతో ప్రోత్సాహం చూపారు.. ఈ కార్యక్రమంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన తోటి విద్యార్థులకు సన్మాన కార్యక్రమం కనులపండువగా అనిపించింది.. వట్టే జానయ్య యాదవ్ చిన్నతనంలో కాలువలో పడి కొట్టుకపోతున్న తన తోటి విద్యార్థిని ప్రాణాలకు తెగించి రక్షించినందుగాను సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. వివిధ రంగాల్లో స్థిరపడిన తోటి మిత్రులందరికి కూడా సన్మాన కార్యక్రమం నిర్వహించడం మరుపురాని సన్నివేశంగా ఈ



కలయిక ఆనందబాష్పాలకు దారితీసింది.. అలనాటి ఈ విద్యార్థులకు విద్యాబోధన చేసినటువంటి ఉపాధ్యాయులందరికీ కూడా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆనాటీ ఉపాధ్యాయులు. సంధ్య మేడం, లక్ష్మీ మేడం, వెంకట్ రెడ్డి సార్, సుదర్శన్ రెడ్డి సార్, వెంకటేశ్వర్లు సార్, చారి సార్, జానకి రామ్ రెడ్డి సార్ పాల్గొని తమ విద్యార్థులతో ఆడుతూ పాడుతూ ఎంజాయ్ చేశారు..


# ఇండిగోలో సాంకేతిక లోపం.. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో సాంకేతిక సమస్య తలెత్తింది. శనివారం (అక్టోబర్ 5) మధ్యాహ్నం 12:30 గంటలకు మొదలైన సాంకేతిక లోపంతో దేశవ్యాప్తంగా సంస్థ కార్యకలాపాలు, విమాన సేవలపైనా తీవ్ర ప్రభావం చూపింది. సాంకేతిక సమస్య కారణంగా పలు విమానాలు రద్దు కావడంతో పాటు మరికొన్నింటిని వివిధ మార్గ్లో దారి మళ్లించారు. టెక్నికల్ ఇష్యూ వల్ల ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో సర్వీస్ లకు చెందిన చెక్-ఇన్‌లు నత్తనడకన సాగుతున్నాయి. చెక్-ఇన్ కోసం ప్రయాణికులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. టికెట్ బుకింగ్‌లు సైతం అవ్వడం లేదని ప్రయాణికులు సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సాంకేతిక లోపంపై ఇండిగో సోషల్ మీడియా (ఎక్స్) వేదికగా రియాక్ట్ అయ్యింది. “మా నెట్‌వర్క్‌లు అన్నింటిలోనూ తాత్కాలికంగా వ్యవస్థలు నెమ్మదించాయి. మా వెబ్‌సైట్, బుకింగ్ సిస్టమ్‌పై ఈ ప్రభావం పడింది. సాంకేతిక లోపంపై మా టీమ్ పని చేస్తోంది. ప్రతి ఒక్కరికీ సహాయం చేయడంతో పాటు ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అంకిభావంతో నిపుణుల బృందం పని చేస్తోంది. వీలైనంత త్వరగా సమస్యను గుర్తించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి సీరియస్ గా పని చేస్తున్నాం. ఈ సమయంలో మీకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాం’ అని ట్వీట్ చేసింది. పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని ప్రయాణికులకు ఇండిగో ఎయిర్ లైన్స్ విజ్ఞప్తి చేసింది.

## వెంకట స్వామి ఆశయాలను ముందుకు తీసుకుపోతాం



**హైదరాబాద్ పెన్ పవర్:**సాగర్ పార్క్ ట్యాంక్ బండ్ పై కాంగ్రెస్ సీనియర్ వెంకట్ స్వామి (కాకా) 95 వ జయంతి వేడుకలు జరిగాయి. సాగర్ పార్క్ లొ వెంకట స్వామి (కాకా) విగ్రహానికి ఎమ్మెల్యేలు వివేక్ , వినోద్ లతో కలిసి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో నైతిక విలువలను, ప్రజా స్వామ్య విలువలను ఏ విధంగా పరిష్కరించరించలేని అంశాలను కూడా అవలీలగా అధిగమించిన నేత వెంకట్ స్వామి. ఎన్ఎస్యూఐ నాయకుడిగా ఉన్నప్పటి నుండి మమ్మల్ని ప్రోత్సహించి మమ్మల్ని వెనుకుండి నడిపించారు. సహకార సంఘాల లో కూడా మాకు అండగా నిలిచారు. కాకా ఆలోచనలు ఎస్సి ,ఎస్టీ, బీసీ మైనారిటీ ల కోసం కోసం అహర్నిశలు కృషి చేశారు. బలహీన వర్గాలను న్యాయం జరగడానికి వారి గొంతుగా మేమంతా ముందుకు పోతున్నాం. కాకా వారసులు వివేక్ ,వినోద్ రాజకీయాల్లో ఉన్నత శిఖరాలకు చేరారు. వెంకట్ స్వామి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని అన్నారు.

## బతుకమ్మ మీద ఆంక్షలు దుర్మార్గం

### బిజెపి మహిళా మోర్చా నేత డాక్టర్ శిల్పారెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో పాతబస్తీలో ప్రశాంత వాతావరణంలో, అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించి, ద్వేషం చూపించడాన్ని మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసు వ్యవస్థ ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారిందనడానికి ఇదే నిదర్శనం. మహిళలకు అలవిగాని హామీలిచ్చి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలను పక్కనపెట్టడం తెలంగాణ సంస్కృతిని, మహిళాలోకాన్ని అవమానించడమేనని అన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను సాకుగా చూపి, రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోకుండా ఆంక్షలు విధించడం దుర్మార్గమైన చర్య. తెలంగాణ పోరాట చరిత్రను తప్పుదోవ పట్టించేలా, సంస్కృతిని కించపర్చేలా కుట్ర జరుగుతోంది. అసలు హిందూ పండుగలంటే ఎందుకింత కడుపు మంటనో స్పష్టం చేయాలి. పాతబస్తీ పాకిస్తాన్ లోనో, బంగ్లాదేశ్ లోనే లేదనే విషయం గుర్తెరగాలని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# ఇండస్ట్రీ, సర్కార్ మధ్య గ్యాప్...





**హైదరాబాద్, అక్టోబరు 5, పెన్ పవర్:** సినిమా ఇండస్ట్రీకి.. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు విడదీయరాని అనుబంధం ఉంది. కొంత మంది నటులు వివిధ పార్టీల తరఫున రాజకీయాల్లో ఉన్నారు. చాలా మంది పార్టీలకు అతీతంగా పాలకులకు సహకరిస్తూ.. పాలకుల సహకారం పొందుతూ వస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే ఈ సంప్రదాయం కొనసాగుతోంది. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఇండస్ట్రీ వర్గాలు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు సహకారం అందిస్తున్నాయి. అయితే 2019 నుంచి 2024 వరకు ఏపీ సర్కార్ నుంచి తెలుగు ఇండస్ట్రీకి మద్దతు కరువైంది. దాని ఫలితం 2024లో వైసీపీ అధికారం కోల్పవడానికి ఇండస్ట్రీ కూడా పరోక్షంగా కారణమైంది. తెలంగాణలో గడిచిన పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కార్‌కు, ఇండస్ట్రీకి మధ్య సత్సంబంధాలు కొనసాగాయి. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రెండ నెలల క్రితం వరకూ ఇండస్ట్రీ రేవంత్ సర్కార్‌కు అనుకూలంగానే ఉంది. కానీ హైడ్రా నాగార్జునకు చెందిన ఎన్‌కన్వెన్షన్‌ను కూల్చిన తర్వాత సర్కార్‌కు, ఇండస్ట్రీకి మధ్య గ్యాప్ పెరిగింది. నాగార్జున ఎన్ కన్వెన్షన్ అక్రమమే అయినా పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవమరించింది. రేవంత్ మాత్రం పెద్దలు, చిన్నతు, నేతలు, అధికారులు అనే తేడా లేకుండా ఆక్రమణలు కూల్చాలని హైడ్రాకు పవర్స్ ఇచ్చారు. దీంతో గత నెలలో నాగాజ్జున ఎన్ కన్వెన్షన్‌ను కూల్చింది.తాజాగా మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై విమర్శలు చేసే క్రమంలో సినిమా ఇండస్ట్రీలోని మహిళా నటులతోపాటు సమంత, నాగచైన్య విడాకులకు కేటీఆర్ కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు. వివాదంతో సంబంధం లేని నాగార్జున ఫ్యామిలీని ఇందులోకి లాగడంతో ఇండస్ట్రీ ఒక్కసారిగా మంత్రిపై తిరగబడింది. నాగార్జున ఫ్యామిలీతోపాటు సమంత, పలువురు హీరోలు, హీరోయిన్లు, నటీనటులు మంత్రి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మంత్రి కొండా సురేఖ దిగి వచ్చారు. తన వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నట్లు తెలిపారు. తాను ఎవరినీ కించపర్చాలని ఈ వ్యాఖ్యలు చేయలేదని, కేటీఆర్ నైజం ఎండగట్టేందుకు మాత్రమే మాట్లాడానని తెలిపారు. అయినా ఇంకా ఇండస్ట్రీ నుంచి మంత్రి వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయిమంత్రి కొండా సురేఖ చేసిన వాయఖ్యలపై హీరో నాగార్జున హైకోర్టును ఆశ్రయించారు. తన పరువుకు నష్టం కలిగించేలా మాట్లాడిన మంత్రిపై పరువు నష్టం దావా వేశారు. వివాదం పెద్దది అవుతుండడంతో రంగంలోకి దిగిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ రంగంలోకి దిగారు. వివాదాన్ని ఇంతటితో ఆపేయాలని కోరారు. అయినా ఇండస్ట్రీ వైపునుంచి విమర్శలు కొనసాగుతున్నాయి. దీంతో అతిగా స్పందిస్తున్న ఇండస్రీ ?టతీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇండస్ట్రీ పెద్దల అతి కాంగ్రెస్ పెద్దలకు ఆగ్రహం తెప్పిస్తోంది. కాంట్రోల్ చేయాల్సిన ఇండస్ట్రీ పెద్దలు స్పందించకపోవడం కూడా తెలంగాణ ప్రభుత్వ అసంతృప్తికి కారణమవుతోంది. వ్యాఖ్యలు ఉప సంహరించుకున్న తర్వాత కూడా ఇండస్ట్రీవైపు నుంచి విమర్శలు కొనసాగడం సీఎంకు కోపం తెప్పించింది.సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఇండస్ట్రీ తీరును పలుమార్లు తప్పు పట్టారు. సినిమాలు తీస్తున్న నటీనటులు డ్రగ్స్‌కు అలవాటు కావొద్దని యువతకు ఎందుకు సూచించడం లేదని ప్రశ్నించారు. తర్వాత నంది అవార్డుల స్థానంలో గద్దర అవార్డు ఇస్తామని సీఎం ప్రకటించారు. కానీ, దీనికి అడుగు ముందుకు పడడం లేదు. టిక్కెట్ల రేట్ల పెంపు విషయంలో ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న ఇండస్ట్రీ ఇతర విషయాలపై మాత్రం స్పందించడం లేదని పేర్కొన్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఇండస్ట్రీ స్పందిస్తున్న తీరుపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇండస్ట్రీపై సానుకూలంఆ ఉండాల్సిన పని లేదని భావిస్తున్నట్లు తెలిసింది. అతిగా స్పందించడం మాని తటస్తంగా ఉండే ప్రయత్నం చేయడం మంచిదని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

# తిరుమలలో విఐపీ సంస్కృతి తగ్గాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** టీటీడీ అధికారులతో పద్మావతి అతిథి గృహంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమిక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో, వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.

సమిక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ఇక్కడ ప్రతిఒక్కరూ పనిచేయాలి. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదు...ఏ విషయంలోనూ రాజీ పడొద్దు భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోండి...ముందస్తు ప్రణాళిక చాలా అవసరమని అన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికతో పనిచేయాలని అన్నారు,. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలి. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలి. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి సూచించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగింది అని భక్తులు చెపుతున్నారు....ఇది ఎల్లప్పుడూ, పూర్తిగా కొనసాగాలి...మరింత మెరుగుపడాలి. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడండి....అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలి. తిరుమలలో విఐపీ సంస్కృతి తగ్గాలి...ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదు. సింపుల్ గా, ఆధ్యాత్మిక ఉట్టిపడేలా అలంకరణ ఉండాలి....ఆర్భాటం, అనవసర వ్యయం వద్దు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి. దేశ విదేశాలనుంచి వచ్చేవారిని గౌరవించుకోవాలి.

దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని అన్నారు. తిరుమల పేరు తలిస్తే....ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలి. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలి....ఇదొక ప్రత్యేకమైన క్షేత్రం. తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి అని ముఖ్యమంత్రి సమీక్షలో సూచించారు

# రాష్ట్ర రవాణాశాఖ అర్ధవార్షిక ఆదాయంలో రంగారెడ్డి జల్లాది 45 శాతం వాటా

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్**



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర రవాణాశాఖ అర్ధవార్షిక ఆదాయంలో ఉమ్మడి రంగారెడ్డి జల్లాది 45 శాతం వాటా ఉందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ స్పష్టం చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ప్రభుత్వానికి రూ.1,436 కోట్ల ఆదాయం వచ్చిందని ఆయన వెల్లడించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల అధికారులతో డిసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో రూ.802 కోట్లు, మేడ్చల్–మల్కాజిగిరిలో రూ.595 కోట్లు, వికారాబాద్ జిల్లాలో రూ.39 కోట్లు వచ్చిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అర్ధవార్షిక ఆదాయ లక్ష్యం 1,792 కోట్లు కాగా, రూ.1,436 కోట్లు సాధించామని, 80 శాతం ఆదాయ లక్ష్యాన్ని చేరుకున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్రానికి వచ్చిన రూ.3,195 కోట్ల ఆదాయంలో 45 శాతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాదేనని ఆయన తెలిపారు. త్రైమాసిక పన్నుల ద్వారా రూ.161 కోట్లు, జీవిత కాలపు పన్నుల ద్వారా రూ.1,120 కోట్లు, ఫీజుల ద్వారా రూ.92 కోట్లు, సర్వీస్ ఛార్జీల ద్వారా రూ.21 కోట్లు, గ్రీన్ టాక్స్ ద్వారా రూ.10 కోట్లు, తనిఖీల ద్వారా రూ.32 కోట్లు మొత్తం రూ.1,436 కోట్ల ఆదాయాన్ని సాధించినట్లు ఆయన వివరించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనదారులు పన్నులు చెల్లించాలని లేని పక్షంలో తనిఖీల్లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఓవర్ లోడ్‌తో తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. 2024–, 25లో ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మూడు జిల్లాల రవాణా శాఖ అధికారులు సుభాష్ చందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సుశీల్ రెడ్డి, నవీన్, వాసు, కృష్ణవేణి, మున్ని, అనూష, ఉపాసిని తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం.. తర్వాత కాలువలో శవం



**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిన 11 ఏళ్ల బాలిక తాలూకు శవం చివరికి ఓ కాలువలో దొరికింది. ఆ బాలికను బలాత్కరించి తర్వాత కాలువలో శవం పడేసి ఉంటారని ఆ బాలిక కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆరోపించారు. దాంతో జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన మొదలయింది. రిపోర్టుల ప్రకారం ట్యూషన్ తరగతుల నుంచి తిరిగొస్తున్న బాలిక కనిపించకుండా పోయింది. దాంతో ఆమె కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై ఫిర్యాదు చేయడానికి స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. పోలీసుల నుంచి తమకు సహకారం దక్కగ పోగా వారి నుంచి వేధింపులు వచ్చాయని వారు ఆరోపించారు. ఆ తర్వాత ఉదయం ఆ బాలిక శవం దొరికింది. దాంతో పెద్ద ఎత్తున స్థానికు గుమిగూడారు. తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పోలీసులు సకాలంలో చర్యలు తీసుకోలేదన్నారు. అనేక మంది మహిళలు కర్రలు చేతపట్టుకుని కదులుతున్న వీడియో ఇప్పుడు ఆన్ లైన్లో వైరల్ అయింది. వారంతా నిందితుడి మీద వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరో వీడియోలో సకాలంలో ఫిర్యాదు ఎందుకు నమోదు చేయలేదంటూ స్థానికులు పోలీసులతో గొడవపడడం వైరల్ అయింది. మమతా బెనర్జీ ప్రభుత్వం ఫిర్యాదు నమోదు చేయడంలో కూడా విఫలమవుతోందని బిజెపి నాయకుడు అమిత్ మాలవియా 'ఎక్స్' పోస్ట్ పెట్టారు. బెంగాల్ లో మహిళలు సురక్షితంగా ఉండాలంటే మమతా బెనర్జీ పోవాలని కూడా ఆయన తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# సురేఖివి దిగజార్చుకునే వ్యాఖ్యలే

**మంత్రుల బుర్రలను ప్రక్షాళన చేయాలి**

**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వ్యాఖ్యలపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. మూసీ కాదు ముందు మీ బుర్రలు ప్రక్షాళన చేసుకోండి రేవంత్ పాలన అగమ్యగోచరంగా ఉంది. 2014 కు ముందు తరువాత జరిగిన అభివృద్ధి అందరికీ తెలిసిందే. మూసీ దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీనా కదా. ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమింది కేసీఆరా.. కాంగ్రెస్సా అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తో మంచినీళ్లు తెచ్చిందెవరు. మాట్లాడే ముందు సోయితో ఆలోచించి మాట్లాడాలి. మంత్రుల స్థాయిలో ఉండి దిగజా రుడు మాటలు.. ఎవరో చెప్పినవి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ కనిపించడం లేదని ఫిర్యాదు చేయాలన్న కొండా సురేఖ మాటలు పై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. కొండా సురేఖ మాటలు ఆమె మానసిక స్థితి పై అనుమానాలొచ్చేలా ఉన్నాయి. స్థాయిలేని వారికి మంత్రి పదవి రావడంతో అడ్డగోలుగా మాట్లాడు తు న్నారు. ఆకతాయిలు చేసిన పనులకు కేటీఆర్ కు ఎం సంబంధం. రేవంత్ వెనకాల ఉండి మంత్రులతో అవాకులు మాట్లాడిస్తున్నారు. సురేఖ మాటలు స్వంత పార్టీ నాయకులు సైతం సిగ్గుపడేలా ఉన్నాయి. హామీల అమలులో విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది కాంగ్రెస్. హామీలు విఫలమై హైడ్రా , హైడ్రా విఫలమై సినీ తారల అంశం తెరపైకి తెస్తున్నారు. రేవంత్ డైవర్షన్ రాజకీయాలతో కుటుంబాలు నాశనం అయ్యేలా ఉన్నాయ్. కేసీఆర్ ని అంటే.. కొండా మురళి కనపడటం లేదని కొందరు మీమ్స్ పెడుతున్నారు. మనుషులను మాయం చేసే చరిత్ర మీది. చిల్లర మాటలు అని , అనిపించుకోవడం దేనికి. సురేఖ వి స్థాయిని దిగజార్చు కునే మాటలే. మూసీ ప్రక్షాళనకు అడ్డుకుంటే ఉద్యమం చేస్తామన్న మంత్రి కోమటిరెడ్డి కామెంట్స్ పై మాట్లాడుతూ కోమటిరెడ్డి మానసిక స్థితి సరిగ్గాలేదు. కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ హయాంలో మూసీ స్థితి పై చర్చకు సిద్ధమా. నేటి మూసీ దుస్థితికి కారణం కాంగ్రెస్సే. మూసీ ప్రక్షాళన కాదు సీఎం మంత్రుల బుర్రలు ప్రక్షాళన చేయాలి. మూసీ మురికి కన్నా ఎక్కువ కలుషితమైన కాంగ్రెస్ ఆలోచనల సుందరీకరణ జరగాలని అన్నారు,


## శ్రీశైలంలో దసరా మహోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది దసరా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కావడంతో మల్లన్న క్షేత్రం భక్తులతో కళ కళలడుతుంది ఉదయం నుండి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది వరుస సెలవు కూడా ఉండటంతో అనూహ్యంగా రద్దీ పెరిగింది భక్తుల వేకువజామున నుండే పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయ క్యూలైన్స్ లో క్యూ కంపార్ట్మెంట్ లలో బారులు తీరారు దీనితో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 3 నుండి 4 గంటల సమయం పడుతుంది మరోపక్క దసరా నవరాత్రులు కూడా ఉండటంతో భక్తులు శ్రీస్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు భక్తుల రద్దీతో అధికంగా ఉండటంతో క్యూ లైన్స్,కంపార్ట్మెంట్ లలో అల్పాహారం, పాలు,బిస్కెట్లు మంచి నీరు ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు దసరా మహోత్సవాల నేపద్యంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ ఈవో పెద్దిరాజు అధికారులు భావిస్తున్నారు అలానే సాయంత్రం దసరా మహోత్సవాల మూడోవరోజు కావడంతో సాయంత్రం భ్రమరాంబికాదేవి అమ్మవారు చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి రావణవాహనంపై శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులు అధిరోహించిన ప్రత్యేక పూజలందుకొని ఆలయ పురవీధుల్లో వందలాది మంది భక్తుల నడుమ గ్రామోత్సవంగా విహరించారు.

## కుటుంబ కలహాలతో పిల్లలకు విషం పట్టి,తాను కూడా తాగిన తల్లి

**హైదరాబాద్ పెన్ పవర్:** కురుపాం మండలం లంకాజోడు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో 6నెలల చిన్నారికి, 5 ఏళ్ల కుమారునికి విషం పట్టించింది తల్లి బిడ్డిక రమ్య...అలాగే తాను కూడా సేవించింది. స్థానికులు ఆమె ఒంటి నిండా రక్తం ఉండటాన్ని గుర్తించారు. హుటాహుటిన భద్రగిరి ఆసుపత్రికి గ్రామస్తులు తరలించడంతో వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. చిన్నారుల తండ్రి రమేష్ పార్వతీపురంలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# నరసింహస్వామికి శతఘటాభిషేకం



**హైదరాబాద్ పెన్ పవర్:** శనివరా ంనాడు నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేకం నిర్వహించారు ఆలయ అర్చకులు....స్వాతి నక్షత్రం సందర్బంగా భక్తులు,స్థానికులు అధిక సంఖ్యలో ఆలయ కొండ చుట్టూ గిరి ప్రదక్షిణచేశారు....నారసింహుని జన్మనక్షత్రం సందర్బంగా శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశాల లోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పెరుగు తో వేదమంత్రలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు ఆలయ అర్చకులు...స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో ఆలయ ఈఓ, స్థానికులు,భక్తులు పాల్గొన్నారు...యాదగిరిగుట్ట ఆలయంతో పాటు

అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు......

## తుంగతుర్తి కాంగ్రెస్ లో వర్గపోరు



హైదరాబాద్ పెన్ పవర్: తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బయటపడింది. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానంద చారి అధ్యక్షతన సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేసారు. దగాపడ్డా కాంగ్రెస్ నాయకుల్లారా కదలిరండి పేరుతో సమావేశం జరిగింది. కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి నూతనకల్ పోలీస్ స్టేషన్ కు పోలీసులు తరలించారు.

## అమ్మవారి సేవలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్ పెన్ పవర్: శ్రీ పద్మావతి అమ్మవారిని పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎడిపై స్కూల్స్ అధినేత ప్రణీత్ పెనుమాడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న మంత్రికి అధికారులు ఘనస్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి ఆ ముక్కలు తీర్చుకున్న అనంతరం మూల మూర్తిని దర్శించుకున్నారు. ఆశీర్వాద మండపంలో అర్చకులు వేదమంత్రోచ్చారణ ఆశీర్వాదం చేయగా అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ గోవిందరాజన్, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ కే పి చంద్రశేఖర్, సీనియర్ అర్చకులు బాబు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11వ తేదీనే మద్యం షాపుల కేటాయింపు ఎక్సైజ్ శాఖ



హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి లాబీయింగ్ కు తావు లేకుండా మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ తెలిపారు.

రూ.99కే క్వార్టర్ బాటిల్ అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ నెల 11న లాటరీ ద్వారా షాపులు కేటాయిస్తామని, అలాగే 12వ తేదీ విజయదశమి నుంచి మద్యం దుకాణాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

బార్ల లైసెన్స్ 2025 ఆగస్టు వరకు ఉండటంతో వాటి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

హైదరాబాద్ పెన్ పవర్:శక్తి పటాల ప్రదర్శనలో ఎటువంటి అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం డీఎస్పీ అబ్దుల్ సుభాన్ హెచ్చరించారు.ఈ నెల 2 వ తేదీన బలరాముని పేటలో చోటు చేసుకున్న ఇరువర్గాల ఘర్షణ కేసులో 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపామన్నారు.వీరిలో అత్యధిక మంది గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ బీటెక్ విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థులు రాగద్వేషాలకు పోయి ఇటువంటి కేసుల్లో చిక్కుకోవడం బాధాకరమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారు ఎవరైనా చూస్తూ ఊరుకోమని అయన హెచ్చరించారు...

# ఇప్పటి వరకు 188 మంది మావోయిస్టులు హతం

హైదరాబాద్ పెన్ పవర్:ఈ యేడాది లో ఇప్పటివరకు 188 మంది నక్సలైట్లు ఎన్కౌంటర్లో హతమయ్యారు. 212 మందికి పైగా నక్సలైట్లను అరెస్టు చేసినట్లు బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్రాజ్ పి తెలిపారు. 201 మంది నక్సలైట్లు కూడా లొంగిపోయారు. 10 రోజుల క్రితం, సెప్టెంబర్ 24న, సుక్మా జిల్లాలో ఎన్కౌంటర్ జరిగింది. ఘటనలో ఇద్దరు నక్సలైట్లు మరణించారు. అయితే ఇద్దరి మృతదేహాలను సహచరులు ఎత్తుకెళ్లారు.

మార్చి 20న దంతెవాడలో ఓ మహిళ సహా ఇద్దరు నక్సలైట్లు హతమయ్యారు. మార్చి 27న బీజాపూర్లో నక్సలైట్ డిప్యూటీ కమాండర్ సహా ఆరుగురు నక్సలైట్లు హతమయ్యారు. ఏప్రిల్ 3న బీజాపూర్లోని కోర్చోలి ఎన్కౌంటర్లో ఒక మహిళతో సహా 13 మంది నక్సలైట్లు మరణించారు. ఏప్రిల్ 6న తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ఏప్రిల్ 16న కంకేర్లో జరిగిన ఎన్కౌంటర్లో 29 మంది నక్సలైట్లు మరణించారు. వీరిలో 15 మంది మహిళలు ఉన్నారు. ఏప్రిల్ 30న, నారాయణపూర్లోని సిజి-మహారాష్ట్ర సరిహద్దులో 10 మంది నక్సలైట్లు మరణించారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు.

మే 10న బీజాపూర్ జిల్లాలోని పీడియాలో ఇద్దరు మహిళలు సహా 12 మంది నక్సలైట్లు మరణించారు. మే 25న సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. జూన్ 8: అబుజ్మడ్లోని అమ్దాయ్ ప్రాంతంలో ఆరుగురు నక్సలైట్లు హతమయ్యారు. జూన్ 14-15 తేదీల్లో అబుజ్మడ్లో నలుగురు మహిళలు సహా 8 మంది మావోయిస్టులు మరణించారు. జూలై 19న దంతెవాడలో మహిళా నక్సలైట్ హత్యకు గురయ్యారు. ఆగస్టు 31న నారాయణపూర్లో జరిగిన ఎన్కౌంటర్లో ముగ్గురు మహిళా నక్సలైట్లు మరణించారు. సెప్టెంబర్ 3న దంతెవాడలో 6 మంది మహిళలు సహా 9 మంది నక్సలైట్లు హతమయ్యారు. సెప్టెంబర్ 5న సిజి-తెలంగాణ సరిహద్దులో ఇద్దరు మహిళలు సహా 6 మంది మావోయిస్టులు మరణించారు. సెప్టెంబర్ 24న సుక్మా జిల్లాలో ఇద్దరు నక్సలైట్లు హతమయ్యారు. అక్టోబర్ 4న నారాయణపూర్-దంతేవాడలో ఇప్పటివరకు 36 మంది నక్సలైట్లు హతమయ్యారు.మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది

# రాజీవ్ రహదారిలో స్పీడ్ లేజర్ గన్

సిద్దిపేట పెన్ పవర్:: రాజీవ్ రహదారి కరీంనగర్ రోడ్డు అతివేగంగా వెళుతున్న వాహనాలను సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ స్పీడ్ లేజర్ గన్ తో పరిశీలించారు. అధిక వేగం ఎప్పటికైనా ప్రమాదకరం. మనిషి ప్రాణం విలువ తెలుసుకొని వాహనాలు నడపాలి. పండుగ రోజులలో కుటుంబానికి విషాదం మిగిల్చవద్దని అయన అన్నారు.



ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు అధిక వేగంతో వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని, ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తెలుసుకుంటున్న చర్యలకు వాహనదారులు సహకరించాలని సూచించారు. రాజీవ్ రహదారి కరీంనగర్ రోడ్ ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగంగా వెళుతున్న వాహనాలను పరిశీలించి ఓవర్ స్పీడ్ అధిక వేగం 90 కంటే ఎక్కువ వేగంగా వెళ్లే వాహనాలపై 100 కేసులు నమోదు చేయడం జరిగింది. అతివేగం ఎప్పటికీ ప్రమాదకరమని 80 లో వెళ్లే వాహనానికి 100 స్పీడ్ తో వెళ్లే వాహనానికి పెద్ద తేడా ఉండదని 10 నుంచి 15 నిమిషాలు తేడా మాత్రమే ఉంటుందని ఈ విషయం వాహనదారులు గమనించి అధిక వేగంగా వాహనాలు నడపవద్దని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదానికి గురై ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రాణం విలువ తెలుసుకొని వాహనాలు నడపాలని సూచించారు. వేగంగా వెళితే మీకు ప్రమాదం, మరియు ఎదురుగా వచ్చే వాహనదారులకు కూడా ప్రమాదం, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. దసరా బతుకమ్మ పండుగ ఉన్నందున కుటుంబ సభ్యులతో వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అధిక వేగంగా వాహనాలు నడిపే వారిపై స్పీడ్ లేజర్ గన్ ద్వారా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణ గురించి మాత్రమే స్పీడ్ లేజర్ గన్ తో కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పీడ్ లేజర్ గన్ ఆపరేటర్ జగదీశ్వర్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పజాసమస్యలను వదిలేసి లడ్డూపై దుష్ప్రచారం

హైదరాబాద్ పెన్ పవర్: వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కన్నబాబు మీడియా తో మాట్లాడారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ని రాజకీయాల్లోకి టిడిపి లాగింది. టిడిపి దేవుడిని కూడా వదలడంలేదు. జరిగిన సంఘటన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగితే అది గత ప్రభుత్వానికి అంటకడుతున్నారని అన్నారు. తాము ఇచ్చిన నివేదికను పూర్తిగా నమ్మవద్దని ఎన్డీడీబీ చెప్పింది. శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి కలవలేదని ఈవో చెబుతున్నా టిడిపి ఇంకా దుష్ప్రచారం చేస్తుంది. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వారిని పట్టించుకోలేదు. ఇసుక తీవ్ర కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయింది. విశాఖ ఉక్కు ను ప్రైవేటు పరం చేసేందుకు అడుగులు పడుతున్నాయి. మహిళలు స్వేచ్ఛగా రోడ్ పై తిరిగే పరిస్థితి లేదు. ఏడు సంవత్సరాల ముస్లిం



బాలిక శవమై తేలితే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు. మెడికల్ సీట్లు తగ్గిపోయాయి. ఆర్బీకే లను మూతపడే స్థితికి తీసుకువచ్చారని అన్నారు.ఇది మంచి ప్రభుత్వం అని మీరు బాజా కొట్టుకోవడం కాదు ప్రజలు చెప్పాలి. ఉల్లిపాయలు ధరలు విపరీతంగా పెరిగిపోయింది. బియ్యం,వంట నూనెలు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రజాసమస్యలను పక్కదారి పట్టించడానికి లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు. కాకినాడ లో గతంలో ట్రక్కు ఇసుక 16 వేలు ఉంటే ఇప్పుడు 30 వేలు తీసుకుంటున్నారు.

ఎంతో పవిత్రమైన తిరుమలలో గోవింద నామస్మరణ తప్ప మరేమీ జరగ కూడదు కాని టిడిపి చంద్రబాబు నామస్మరణ చేయిస్తుంది. చంద్రబాబుది భక్తి కాదు ప్రచారంతో లబ్ది పొందాలనే తాపత్రయం. చంద్రబాబు ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికి వదిలేసినా ప్రదాన ప్రతిపక్షం గా వైసిపి విస్మరించదు. మద్యం పాలసీ మార్చేసి 15లక్షల ఉద్యోగాలు తీసేసారు. నిత్యావసరాల ధరలు పెంచేసి మద్యం ధరలు తగ్గిస్తారంట ఇదేమి పాలనని నిలదీసారు.

# ఛత్తీస్ గడ్ లో భారీ ఎన్కౌంటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛత్తీస్ గడ్ లో భద్రతా బలగాలు పక్కా ప్రణాళికతో మావోలను మట్టుబెట్టాయి. అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోలు సమావేశం అయ్యారనే సమాచారంతో 2 వేల మంది భద్రతా బలగాలు మావోలను చుట్టుముట్టారు. మావోయిస్టులు కోలుకునే లోపే భద్రత బలగాల తుపాకులు గర్జించాయి. మావోయిస్టులు తప్పించుకునే పరిస్థితి లేకపోవడంతో ఎదురు కాల్పులకు దిగినా.... అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది.వరుస ఎన్కౌంటర్లతో 2024 జనవరి నుండి ఇప్పటి వరకు సుమారు 250 మందికి పైగా మావోయిస్టులు వివిధ ఎన్కౌంటర్లలో మృతిచెందగా, శుక్రవారం ఛత్తీస్ ఘడ్ నారాయణ్ పూర్,దంతే వాడ జిల్లాల సరిహద్దు ప్రాంతం మాద్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భారీగా చోటుచేసుకున్న భీకర ఎదురు కాల్పులలో 36 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతి చెందిన మావోయిస్టుల్లో అగ్ర నేతలు ఉండి ఉంటారనే ప్రచారం జోరుగా సాగుతుంది. పోలీసు ఉన్నతాధికారులు ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టులను గుర్తించే పనిలో ఉన్నారు.ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని ఎస్. పి ప్రభాత్ కుమార్ తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ ఎదురు కాల్పులలో భద్రతా బలగాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# పేద ప్రజల హృదయాలలో దీపమై వెలుగిన మహనీయుడు (కాకా) జి. వెంకటస్వామి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**హైదరాబాద్ పెన్ పవర్:జగిత్యాల** గరీబోళ్లకు గొంతుకై.. అన్నార్థులకు ఆపన్నహస్తమై.. ఉద్యమకారులకు ఉక్కుపిడికిలై.. మేరా సఫర్.. జనతా కే సాథ్ అంటూ కడవరకూ తపించి... తెలంగాణ కోసమే శ్వాసించిన మహనీయుడు కాకా అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాజీ కేంద్రమంత్రి శ్రీ జి. వెంకటస్వామి (కాకా) జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పోరాటం చేశారని, కార్మికుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించి లక్షలాది మంది కార్మికుల జీవితాలకు బాటలు వేశారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేశారని, కాకను స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకట్ స్వామి ( కాక)  95 వ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పెన్ పవర్:** పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి కటస్వామి, 95వ, జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఇల్లంధకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు, మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు,కాకా, అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో,,కాక,,వెనుకడుగు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహనీయుడు అని, రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్, గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, పెద్ది కుమార్ , రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**సూర్యాపేట పెన్ పవర్:** తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామ శివారులోని 365 జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి స్థల పరిశీలన చేశారు

ఎమ్మెల్యే మాట్లటాడుతూ ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం తన కల. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఐటీఐ కళాశాలల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తా. ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు అయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయి. త్వరలో ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి శంకుస్థాపన చేస్తాం.. ఈ ప్రాంతంలో ఏ పరిశ్రమ పెడితే బాగుంటుందని విషయంపై చర్చించారు. ఈ మేరకు పక్కనే ఉన్న రుద్రమ్మ రిజర్వాయర్ ను తిలకించారు.

## చంద్రఘంటా అలంకారంలో బాసర అమ్మవారు

**హైదరాబాద్ పెన్ పవర్:**బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారు చంద్రఘంటా అలంకారం లో దర్శనం ఇచ్చారు.

అమ్మవారి మూడవ అవతారం చంద్రఘంటా మాత ఈ రూపం మిక్కిలి కళ్యాణ కారకం. శిరస్సుపై ధరించిన చంద్రుడు అర్ధాకృతిలో ఉండటం వల్ల అమ్మవారికి చంద్రఘంటా అని పేరు వచ్చింది. జపమాల,ఘంట, బాణం,ఖడ్గం, శ్వేత పద్మం, పానపాత్ర, త్రిశూలం, ధనుస్సు, కమలం, గద ధరించి మహాలావణ్య శోభతో ప్రకాశిస్తుంది. భక్తుల కష్టాలను అతి వెంటనే నివారిస్తుంది. ఏవిధమైన భయాలు వారిని బంధింపవు. ఈ రోజు అమ్మవారికి కొబ్బరి అన్నం నైవేద్యంగా సమర్పించారు.

## మావోయిస్టులు బయటకు రావాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో గాయపడిన డీఆర్జీ జవాన్ రామచంద్ర యాదవ్ ను రాయపూర్ ఆసుపత్రిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ పరామర్శించారు. జవాన్ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన సైనికుడి నుంచి ఎన్ కౌంటర్ సంఘటన వివరాలను తెలుసుకున్నారు. ఇప్పటి వరకూ జరిగిన నక్సల్స్ ఆపరేషన్లో ఇది పెద్ద ఆపరేషన్ అని చెప్పారు. పెద్ద సంఖ్యలో ఏకే 47 లు, ఎస్ ఎల్ ఆర్ లు స్వాధీనం చేసుకున్నారు. అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ తిరిగి ఇంటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వం నక్సల్ లొంగుబాటు విషయం లో ఒక మంచి సరెండర్ పాలసీ అమలు చేస్తుందని అన్నారు. బస్తర్ అభివృద్ధి కోసం నక్సల్స్ జనజీవన స్రవంతిలోకి రావాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

# దుర్గామాతకు వెండి నెమలి బహూకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:** భక్తులకు కొంగు బంగారంగా... ఇంద్రకీలాద్రిపై వెలసిన జగజ్జననికి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో భక్తితో కానుకలు సమర్పించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల విశ్వాసం. ఈ విశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని ఎంతోమంది భక్తులు అమ్మవారికి కానుకలు సమర్పిస్తుంటారు. గుంటూరుకు చెందిన చేబ్రోలు పుల్లయ్య అనే దుర్గామాత భక్తుడు వెండితో తయారు చేయబడిన నెమలిని శనివారం జగన్మాతకు బహూకరించారు. ఈ బహుమతిని అందజేసిన దాతలకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.ఎస్. రామారావు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దాతలకు శేష వస్త్రంతో పాటు, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

# ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్య



**నిజామాబాద్ పెన్ పవర్:** ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. తల్లి ,తండ్రి, కుమారుడు మృత్యువాత పడ్డారు. సురేష్ (55), హేమలత (50), హరీష్ (22). కుమారుడు ఆన్లైన్ బెట్టింగ్ లో మోసపోయి డబ్బులు పోగొట్టుకున్నట్లు సమాచారం. ఆన్లైన్ బెట్టింగ్ తో పాటు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

# బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకం: మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ఎక్కడా బతుకమ్మ పండుగ ఉండదని.. బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో సాగర్ సొసైటీ గ్రౌండ్స్‌లో (అక్టోబర్ 5) బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి దేవి నవరాత్రులు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రకరకాల పూలతో బతుకమ్మ ను అలంకరించుకొని అమ్మవారిని కొలిచే సంప్రదాయం బతుకమ్మ పండుగని అన్నారు.తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగ మంచి వాతావరణంలో జరుపుకుంటామన్నారు. గతంలో నిజాంకు వ్యతిరేకంగా పాటలు పాడుతూ బతుకమ్మ జరుపుకునేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోదీ తరపున రాష్ట్ర ప్రజలకు నవరాత్రి, బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీసులు, దీవెనలు రాష్ట్రప్రజలందరి మీద ఉండాలని కోరుకుంటున్నాని అన్నారు.

# భవిష్యత్తు హైదరాబాద్ మీద భయం పెంచిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచంలో ఒక మామూలు దేశానికి ఉన్న జనాభా అలాగే భౌగోళిక విస్తీర్ణం హైదరాబాద్ కి ఉన్నాయి. కోటి మంది జనాభాతో హైదరాబాద్ ప్రపంచంలోని అనేక దేశాల కంటే ముందు ఉంది. అలాగే భౌగోళికంగా చూస్తే కనుక హైదరాబాద్ నగరం దక్షిణ భారతదేశంలో మూసీ నది ఒడ్డున దక్కన్ పీఠభూమి ఉత్తర భాగంలో ఉంది. ఆధునిక హైదరాబాద్ 1,005 కిలోమీటర్లు మేర విస్తీర్ణంలో విస్తరించి ఉంది, ఇది భారతదేశంలోని అతి పెద్ద మెట్రోలలో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ అతి పెద్ద ఉపాధి కేంద్రం. అలాగే అతి పెద్ద ఆరోగ్య కేంద్రం. పారిశ్రామిక కేంద్రం. లేనిది ఏదీ హైదరాబాద్ లో లేదు. దక్షిణాదిన కీలకమైన నగరంగా ఉంది. ప్రతీ ఏటా లక్షలలో జనాలు హైదరాబాద్ కి ఉపాధి ఉద్యోగ, వ్యాపార అవసరాల నిమిత్తం వస్తున్నారు. ఎందరు వచ్చినా అక్కున చేర్చుకుని వారికి ఇంత ఉపాధిని అందించే కల్చర్ ఆ పొటెన్షియాలిటీ హైదరాబాద్ కి ఉంది. అందుకే దేశంలోని దాదాపుగా అన్ని రాష్ట్రాల నుంచి హైదరాబాద్ కి జనాలు పొట్ట చేత బట్టుకుని వస్తున్నారు. అలాంటి హైదరాబాద్ లో జనాభా విస్ఫోటనం భయం పొంచి ఉంది. వచ్చిన వారికి తాగేందుకు వాడేందుకు నీరు ఉండాలి కదా. నివాసాలు ఉండాలి కదా. ఇది మేధావులు వేసే ప్రశ్న. ఇక హైదరాబాద్ లో భూగర్భంలో నీటి మట్టాలు బాగా తగ్గిపోతున్నాయి. గతంలో యాభై వంద అడుగులు తవ్వితే తగిలే నీరు ఇపుడు పదిహేను వందల అడుగులు తవ్వినా రావడం లేదు అని తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు %ూశ్రీంశీ =ుం౧% – 4 కోట్ల నుంచి 11 కోట్లకు.. ఆంధ్రా క్రికెటర్ తలరాత మార్చిన బీసీసీఐ ఆయన తెలంగాణా కీలక రాజకీయ నాయకుడు కె వెంకటస్వామి జయంతి వేడుకలలో మాట్లాడుతు భవిష్యత్తు హైదరాబాద్ దర్శనం చేయించారు. హైడ్రా తో ఆక్రమణలను కూల్చివేయకపోతే ఇపుడున్న హైదరాబాద్ ఏదో నాటికి మాయం అవుతుందని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. వాన పడితే నదుల్లా ఉప్పొంగే వీధులతో జనాలకు జల బుల్డోజర్ వస్తుందని కూడా హెచ్చరించారు. హైడ్రా బుల్డోజర్ ఎందుకు అంటున్న వారు రేపటి హైదరాబాద్ గురించి కూడా ఆలోచించాలని ఆయన కోరారు. మన చెరువులు నాలాలు గుంటలు మూసీ నదులను పూర్తిగా పూడ్చేస్తే వచ్చే నీరు ఎక్కడికి పోవాలని ఆయన ప్రశ్నించారు. %ూశ్రీంశీ =ుం౧% – వికెట్ల వెనుక వెన్నుపోటు.. స్లెడ్జింగ్ లో టీమిండియా స్టార్ టాప్ అలాగే భూగర్భంలో నీటి మట్టాలు పెరగకపోతే హైదరాబాద్



దాహార్తికి ఎవరు జవాబు చెబుతారని నిలదీశారు. తాము మూసీ నదిని ప్రక్షాళన చేయాలని అనుకుంటున్నామని అందుకే పేదలను వేరే చోటకు తరలించి మంచి జీవితం ఇవ్వాలని చూస్తున్నామని అన్నారు. ఇదే మూసీ నది నుంచి వచ్చే అ విషాన్ని నల్గొండ వాసులు తాగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి వందేళ్ళ క్రితం 1907లో నిజాం నవాబు ఆనాడు హైదరాబాద్ వరదలతో మునిగిపోతే మళ్ళీ ఆ పరిస్థితి రాకుండా చెరువులు గుంటాలు తవ్వించారని గుర్తు చేశారు. వాటిని ఆక్రమాలతో నింపేస్తూ పోతే రేపటి హైదరాబాద్ ఎలా బతుకుతుందని ఆయన ఆలోచనాపరులకు ఒక కీలకమైన మౌలికమైన ప్రశ్నను సంధించారు. %ూశ్రీంశీ =ుం౧% – ఆ రెండు రాష్ట్రాల్లో బీజేపీకి భారీ షాక్ హైదరాబాద్ ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అలాగే సుందరమైన నగరంగా తీర్చిదిద్దాల్సి ఉందని కూడా ముఖ్యమంత్రి అన్నారు. ఇదిలా ఉండగా రేవంత్ రెడ్డి తీసుకుని వచ్చిన హైడ్రాకు అత్యధిక శాతం ప్రజానీకం మద్దతు ఇస్తున్నారు. హైడ్రా ఉండాల్సిందే అని కోరుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా హైడ్రా విషయంలో పట్టుదలగా ఉంది. చెరువులు నాలాలు ఆక్రమించిన వారి భరతం పడుతోంది. హైడ్రాకు అపరిమితమైన అధికారాలు ఇస్తూ ఆర్డినెన్స్ ని లేటెస్ట్ గా జారీ చేసింది. దానిని అసెంబ్లీలో ఆమోదించుకోవడం ద్వారా న్యాయపరంగా ఇబ్బందులు లేకుండా చేసుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోంది. ఇక మూసీ నది వద్ద ఆక్రమాలన విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమర్ధించుకుంటూ రేపటి భాగ్యనగరం కోసమే ఇదంతా అని రేవంత్ రెడ్డి చక్కగానే వివరించారు. జనంలోకి దానిని చర్చకు పెట్టారు మరి విపక్షాలు దీనికి ఓకే అంటాయా లేక ఆందోళన బాట పడతాయా అన్నది చూడాల్సి ఉంది.

# దెబ్బ మీద దెబ్బ: కొరియోగ్రాఫర్ జానీకి మరో బిగ్ షాక్

**హైదరాబాద్ పెన్ పవర్:** లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన ప్రముఖ కొరియోగ్రాఫర్, జనసేన నేత జానీకి మరో బిగ్ షాక్ తగిలింది. పోక్సో కేసు నమోదు కావడంతో జానీ మాస్టర్ గెలిచిన నేషనల్ ఫిలిం అవార్డ్ ఫర్ బెస్ట్ కొరియోగ్రఫీ 2022 అవార్డ్‌ను కమిటీ రద్దు చేసింది. ధనుష్ నటించిన తిరుచిట్రంబలం సినిమాకుగానూ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా జానీ మాస్టర్ నేషనల్ అవార్డ్ గెలిచిన విషయం తెలిసిందే. ఈ నెల 8న ఢిల్లీలో జరగనున్న అవార్డ్ ఫంక్షన్ హాజరయ్యేందుకు జైల్లో ఉన్న జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు మధ్యంతర బెయిల్ సైతం మంజూరు చేసింది. ఈ సమయంలో అవార్డ్ రద్దు కావడంతో జానీ బెయిల్‌పై సందిగ్ధం నెలకొంది. కాగా, అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో ఈ నెల 19న కొరియోగ్రాఫర్ జానీ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. జ్యుడిషియల్ రిమాండ్ లో భాగంగా ప్రస్తుతం ఆయన చంచల్



గూడ జైల్లో ఉన్నారు. నేషనల్ అవార్డ్ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు రంగారెడ్డి జిల్లా కోర్టు జానీకి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు నేషనల్ అవార్డ్ రద్దు కావడంతో ఆయన బెయిల్ పై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.